# శాంతియుత సమాజ నిర్మాణమే పోలీసుల లక్ష్యం...

- సమాజానికి పోలీసుల సేవలు చిరస్మరణీయం...
- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



జగిత్యాల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి) శాంతియుత సమాజ నిర్మాణమే లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తూ ఎందరో పోలీసులు అమరులయ్యారని వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ ప్రతీ యేటా అక్టోబర్ 21న పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుటున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పేర్కొన్నారు మంగళవారం పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డేను జిల్లాలో నిర్వహించారు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పోలీస్ అధికారులు అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ మనం సమాజంలో శాంతియుతంగా ప్రశాంతంగా జీవిస్తున్నామంటే బోర్డర్స్‌లో పని చేస్తున్న సైనికులు గాని సమాజంలో 24 గంటల పనిచేస్తున్న పోలీసు వారే కారణమన్నారు పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు ప్రజావసరాల కోసం సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు శాంతి భద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిఎస్పిలు సీఐ లు ఎస్సైలు పోలీసు సిబ్బంది అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫౌండేషన్' చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేయూత..

రాయపర్తి అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):మండలంలోని కాట్రపల్లి కొండూరు కొత్తూరు మండల కేంద్రంలోపలుబాధిత కుటుంబాలు అయినకాస్రబోయిన రామచంద్రు , కాస్రబోయిన సాయులు , ఆశం శ్రీనివాస్ ,ఐత ఇందిరా , పిరని మల్లయ్య , ఐత సోమ నర్సయ్య, ఐత జంపి , ఉబ్బని ఎల్లమ్మ , ఉబ్బని రామ ,ఐత కుమార్ విజయ , గారే శ్రీనివాస్ , గారే లక్ష్మి నర్సమ్మ కుటుంబ సభ్యులను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులులేతకుల రంగా రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఐత రామ్ చందర్,ముద్రబోయిన



సుధాకర్,చందు రామ్, పెరటి యాదవ రెడ్డి, చిన్నల ఉప్పలయ్య, గుడ్ల గురునాథం, పోగులకొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, కుంట రాంబాబు, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, ఐత రవి, చందు లక్ష్మన్, ఉబ్బని మధు, గారే నరేష్, గారే విష్ణు, గుండె రాకేష్, రామకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# త్రిశక్తి మాత దేవాలయంలో లక్ష్మి కటాక్ష హెూమం...



కోరుట్ల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ గణేశ నవదుర్గ మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో లక్ష్మి కటాక్ష హెూమం నిర్వహించారు లక్ష్మీ కటాక్ష హెూమం అనేది సంపద శ్రేయస్సు సమృద్ధిని పొందడానికి శ్రీ లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవడానికి చేసే ఒక పూజా కార్యక్రమమని ఈ హెూమానికి వివిధ రకాల మంత్రాలు తామరపూలు నాణేలు వంటి వాటిని ఉపయోగిస్తారు ఈ హెూమం ద్వారా వ్యాపార అభివృద్ధి ధనలాభం ఇంటిలో సంపద వృద్ధి వంటి ప్రయోజనాలు కలుగుతాయని భక్తులు నమ్ముతారు లక్ష్మీ కటాక్ష హెూమం యొక్క ముఖ్య ఉద్దేశాలు సంపద శ్రేయస్సు భౌతిక సంపద శ్రేయస్సు సమృద్ధిని జీవితంలోకి ఆకర్షించడం వ్యాపార అభివృద్ధి వ్యాపారులు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ధన లోటు లేకుండా ఉండటానికి ఈ హెూమం జరుపుకుంటారు లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందడం ఆమె ఆశీర్వాదం కోసం ఇలాంటి హెూమం నిర్వహిస్తుంటారు పూజా పద్ధతులు మంత్ర పఠనం లక్ష్మీ కటాక్ష మంత్రాన్ని జపించడం తర్పణ హెూమం చేయడం తామరపూలతో పూజ లక్ష్మీదేవిని తామరపూలతో పూజించడం లేదా నేతిలో ముంచిన తామరపూలను హెూమంలో వేయడం వంటివి చేయవచ్చు108 రూపాయి నాణేలతో లక్ష్మీదేవిని అలంకరించడం లేదా పూజించడం వంటివి చేస్తారు ప్రసాదంగా పూలు స్వీట్లను నైవేద్యంగా సమర్పించాలి ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్ ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్ ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్ కోశాధికారిగా అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు కటుకం రాజశేఖర్ గాజుల రమేష్ అనుమల్ల శంకర్ చింత లక్ష్మీనారాయణ తాటిపాముల శ్రీనివాస్ దొంతుల నాగరాజు సిరిపురం రాజ్ కుమార్ ఓలేపు దేవరాజం లక్కంపల్లి విజయ్ తాటిపాముల మణికంఠ మిట్టపల్లి రాకేష్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం.

- బూర్గంపహాడ్ శ్రీ సీతారామాంజనేయ స్వామి సన్నిధిలో...

బూర్గంపహాడ్ అక్టోబర్ 21 (వుదయం) బూర్గంపహాడ్ మండల కేంద్రంలో కొలువైయున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించారు. దీపావళి పర్వదినం అమావాస్య మంగళవారం మరింత ప్రత్యేకమైనది కావడంతో స్వామి వారికి తెల్లవారుజాము నుండి వివిధ రకాలతో అభిషేకాలు నిర్వహించి అనంతరం తమలపాకులు, దానిమ్మ కాయలు తో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ పురోహితులు వేద పండితులు సత్యవ్రతలు తెలిపారు. పెదకడిమి (ఆంధ్ర) గ్రామానికి చెందిన సీతారామాంజనేయ భజన మండలి ముసునూరి వెంకట చౌదరి, విజయరాయి గ్రామ భజన బృందం వారితో హనుమాన్ చాలీసా 108 సార్లు పారాయణం చేయించినట్లు ఆలయ పాలకమండలి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక



సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

# లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి...

- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి) మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) నిధుల ద్వారా మంజూరైన నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ గ్రామ పంచాయతీ భవన పనులను వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కోరారు 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మంగళవారం సందర్శించారు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు మంగళవారం రాయికల్ మండలంలోని సింగరావుపేట శ్రీరాం నగర్ ఇటిక్యాల గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు అంగన్వాడీ గ్రామ పంచాయతీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా సింగరావుపేట్ లోని ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్ధిదారులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు నిర్మాణ పనులు మొదలు పెట్టని వారు ఉన్నట్లయితే వారిని వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు ఇంటి నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని ఆరా తీశారు గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ఎన్ని గ్రౌండ్లింగ్ వరకు వచ్చాయని ఎన్ని స్లాబ్ దశకు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారికి సెర్ప్ ద్వారా రుణాలు మంజూరయ్యేలా చొరవ చూపాలన్నారు ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని రవాణా కూలీల వేతనాలు మాత్రం లబ్ధిదారులు చెల్లిస్తే ఇసుక ఉచితంగా సమకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు శ్రీరాం నగర్ లోని అంగన్వాడీ గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) నిధుల ద్వారా మంజూరై నూతనంగా నిర్మిస్తున్న పనులను పరిశీలించారు అంగన్వాడీ గ్రామ



పంచాయతీ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అదేవిధంగా త్వరగా పనులు పూర్తి చేయాలనీ అధికారాలకు సూచించారు 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలనీ అదేవిధంగా నాణ్యత లోపం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు నిర్మాణ పనులు పూర్తిచేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ ఈఈపిఆర్ లక్ష్మణ్ రావు జిల్లా హౌసింగ్ పిడి ప్రసాద్ ఎమ్మార్వోలు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# 4 నుంచి 'హైదరాబాద్ శారీ ఫెస్టివల్'

- వారం రోజులు భారతీయ చేనేత పండుగ
- ఆకట్టుకోనున్న సంప్రదాయ చీరల కలెక్షన్

హైదరాబాద్, అక్టోబర్ 2025: భారతీయ చేనేత కళా వైభవానికి హైదరాబాద్ మరోసారి వేదిక కానుంది. రంగు రంగుల చేనేత చీరలతో నగరం కళకళలాడనుంది. ఈ అద్భుత కళాత్మక ప్రదర్శన ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు ఆమీర్‌పేట్‌లోని కమ్మ సంఘం ప్రాంగణంలో జరుగనుంది. ఈ వేడుక నేషనల్ డిజైన్ సెంటర్, డెవలప్‌మెంట్ కమిషనర్ (హ్యాండ్‌లూమ్స్), టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహిస్తున్నారు. వారం పాటు జరిగే ఈ ఉత్సవం ప్రతి రోజు ఉదయం 11 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 62 మంది చేనేత కళాకారులు, 13 మంది హ్యాండీక్రాఫ్ట్ కళాకారులు తమ కళాత్మకతను ప్రదర్శించనున్నారు. ఈ ఉత్సవంలో దేశ నలుమూలల నుంచి తెచ్చిన సంప్రదాయ చీరల కలెక్షన్ ఆకట్టుకోనుంది. ఇది దేశంలోని ప్రాంతీయ చేనేత సంప్రదాయ వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుంది.



ఉత్తరప్రదేశ్ నుంచి బెనారస్ చీరలు, ఆంధ్రప్రదేశ్ నుంచి కాటన్ బుట్టా, కలంకారీ చీరలు, ఛత్తీస్‌గఢ్ నుంచి కోసా చీరలు, గుజరాత్ నుంచి పటోలా చీరలు, బిహార్ నుంచి భగల్పూర్ సిల్క్ చీరలు, తెలంగాణ నుంచి హ్యాండ్‌లూమ్ టీజీ సిల్క్ చీరలు, ఒడిశా నుంచి ఇకాట్ చీరలు, మధ్యప్రదేశ్ నుంచి చందేరీ చీరలు, మహారాష్ట్ర నుంచి పైఠాణీ చీరలు, ఝార?ండ్ నుంచి తుస్సర్ సిల్క్ చీరలు, రాజస్థాన్ నుంచి కోటా డోరియా చీరలు, తెలంగాణ నుంచి పోచంపల్లి ఇకాట్ కాటన్, సిల్క్ చీరలు ప్రదర్శనలో ఉంటాయి. ప్రతి చీర భారతీయ చేనేత వారసత్వంలోని కళాత్మకత, సంప్రదాయం, సాంస్కృతిక సంపదను ప్రతిబింబించనుంది. హైదరాబాద్ శారీ ఫెస్టివల్ కేవలం ప్రదర్శన మాత్రమే కాదు. ఇది ఒక సాంస్కృతిక పరస్పర మాధ్యమం. సందర్శకులు నేరుగా చేనేత కళాకారులతో మాట్లాడి, వీటి సౌందర్యాన్ని అర్థం చేసుకునే అవకాశం కలదు. సంప్రదాయ డిజైన్‌లు, సూక్ష్మ నేత పద్ధతులు, ప్రాంతీయ ప్రత్యేకతలు తెలుసుకోవచ్చు. చేనేత చీరలను ప్రోత్సహించడం, కళాకారులకు మార్కెట్ అవకాశాలు కల్పించడం, ఫ్యాషన్‌పై అవగాహన కల్పించడం ఈ ప్రదర్శన ప్రధాన లక్ష్యం.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా...

- ఫెడరేషన్ అఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బైరి విజయ్ కుమార్

కోరుట్ల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని ఫెడరేషన్ అఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బైరి విజయ్ కుమార్ అన్నారు హైదరాబాద్ నాంపల్లి క్రిమినల్ కోర్ట్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ ఫెడరేషన్ ఎన్నికలలో కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవ ఎన్నికయ్యారు ఈసందర్భంగా మంగళవారం కోరుట్ల పట్టణ విలేకరులతో బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ న్యాయవాదుల ఐక్యత న్యాయ వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని వెల్లడించారు తన విజయానికి సహకారించిన తెలంగాణ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు సహచర న్యాయవాదులకు ఫెడరేషన్ అఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ




రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బైరి విజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

